



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 7, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




2లో

## ఆ 45 టీఎంసీలూ ఏపీవే

**కృష్ణా డెల్టాకు గోదావరి జలాల మళ్లింపుపై కేడబ్ల్యూడీటీ ముందు తేల్చిచెప్పిన ఏకే గోయల్**

అమరావతి: కృష్ణా డెల్టాకు గోదావరి నుంచి మళ్లించే 80 టీఎంసీలకుగాను.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మిగిలే 45 టీఎంసీల కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతాయని కేడబ్ల్యూడీటీ%-%2కు రాష్ట్ర ప్రభుత్వం తరఫు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ (ఏకే) గోయల్ స్పష్టం చేశారు. విభజన చట్టం 11వ షెడ్యూలులోని ప్రాజెక్టులకు ఆ 45 టీఎంసీలను వినియోగించుకోవచ్చునని చెప్పారు. జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ)%-%2 విచారణ శుక్రవారం కొనసాగింది. ఏపీ ప్రభుత్వం తరఫు సాక్షి ఏకే గోయల్‌ను తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. కృష్ణా డెల్టాకు గోదావరి నుంచి 80 టీఎంసీలను మళ్లిస్తున్నందున నాగార్జున సాగర్ నుంచి ఆ మేరకు కృష్ణా డెల్టాకు విడుదల చేసే నీటిని తగ్గించుకోవచ్చు కదా అంటూ తెలంగాణ న్యాయవాది అడిగిన ప్రశ్నలకు తగ్గించుకోవచ్చునని గోయల్ చెప్పారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను మళ్లించిన సంవత్సరంలో మాత్రమే.. సాగర్ నుంచి విడుదల చేసే నీటిని తగ్గించుకోవచ్చునని చెప్పారు.


### విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే

# యాజమాన్యందే బాధ్యత

### డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు.. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

### ఆరు నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా ఏర్పాట్లు

- పీఈటీల లాగా డ్రగ్స్ గుర్తించేవారిని నియమించాలి
- ఠాణాల్లో డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలేసెయ్యండి
- ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు
- హెూం గార్డుల రోజువారీ వేతనం వెయ్యికి పెంపు
- ప్రమాదంలో చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు
- ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇల్లు: సీఎం రేవంత్ రెడ్డి
- 2వేల మందితో ఎస్‌డీఆర్ఎఫ్.. వాహనాల ప్రారంభం



హైదరాబాద్: "డ్రగ్స్, గంజాయి కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంది. సదరు కేసులు కూడా నాలుగైదేళ్ల విచారణ తర్వాత న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇకపై అలా కుదరదు. డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. 6 నెలల్లో నిందితులకు శిక్షలు పడేలా వీటి ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించాం. అంతేనా..



2లో

## సర్కారును ఎలా ఎదుర్కొందాం?

రేపు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ



## మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు 50 రోజులు

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా.. 75% వినతుల పరిష్కారం

2లో



## గంటకు 1,100 కిలోమీటర్ల వేగం!

భారత్‌లో హైపర్‌లూప్ ఏర్పాటు దిశగా కీలక అడుగు

410 మీటర్ల టెస్ట్ ట్రాక్ పూర్తి చేసిన ఐఐటీ మద్రాస్

ముంబై %-% పుణె మధ్య తొలి దశ హైపర్‌లూప్ నిర్మాణం



2లో

# మళ్లీ రైతాంగం భగ్గు

### శంభు నుంచి ఢిల్లీకి 101 మంది రైతుల పాదయాత్ర

### బారికేడ్లు పెట్టి ఆపేసిన పోలీసులు

వాటిని తొలగించి ముందుకు సాగేందుకు అన్నదాతల యత్నం

అడ్డుకున్న పోలీసులు.. బాష్పవాయువు ప్రయోగం.. ఆరుగురు రైతులకు గాయాలు

### కన్నడనాట మళ్లీ

# కుర్చీలాట!

### సీఎం పోస్ట్ కోసం డీల్ కుదిరిందన్న డీకే

అలాంటిదేమీ లేదన్న సీఎం సిద్ధరామయ్య

మీలో మీరు ఒప్పందాలు చేసుకొంటూ పోతే మేమెందుకు?: హెూంమంత్రి పరమేశ్వర ఫైర్

పాలనను, ప్రజాక్షేమాన్ని పక్కనబెట్టి సీఎం కుర్చీ కోసం కర్ణాటక కాంగ్రెస్ నేతల కుస్తీ



హైదరాబాద్: కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ కుర్చీలాట మొదలైనట్టు కనిపిస్తున్నది. కేపీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ముడా, వాల్మీకి కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మెడకు కేసులు



2లో

# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

రేవంత్ కుసంస్కారంతోనే విగ్రహ దిగ్బంధం: కేటీఆర్

నివాళులర్పించే తీరిక కూడా రేవంత్‌రెడ్డికి లేదా?

ఏడాదైనా 'అంబేద్కర్ హస్తం' తెస్తలేరెందుకు?

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఎందుకు నిలిపివేశారు?

ప్రశ్నించినవారిని అణచివేయడమే ప్రజాపాలనా?



# మళ్లీ రైతాంగం భగ్గు

న్యూఢిల్లీ: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు కేంద్రం చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తో రైతన్న మరోసారి గర్జించాడు. పంజాబ్–హరియాణా సరిహద్దులోని శంభు శిబిరం నుంచి రైతులు శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా పాదయాత్ర (జాతా) ప్రారంభించారు. కొంతదూరం సాగగానే హరియాణా పోలీసులు అడ్డుకున్నారు. అయినా రైతులు అడుగు ముందుకేశారు. దీంతో పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఎనిమిది మంది రైతులు గాయపడ్డారు. దరిమిలా పాదయాత్రను శుక్రవారం ఒక్కరోజు నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. అంతకుముందు ఉదయం 101 మంది రైతులు తమ సంఘాల జెండాలను చేతబట్టి 'చలో ఢిల్లీ' పాదయాత్ర మొదలుపెట్టారు. అయితే పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించి.. బారికేడ్లు, ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. 'సత్నాం వాహెగురూ' అని నినదిస్తూ రైతులు ముందుకు కదిలారు. బారికేడ్లను వారిలో కొందరు తొలగించారు. ఇనుప వలను గగ్గర్ నదిపై నిర్మించిన వంతెనపైకి విసిరేశారు. అయితే తొలి అంచె వరకే వారు ముందుకెళ్లగలిగారు. ఆ తర్వాత వారు అడుగు కూడా వేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓ రైతు సాహసంతో పోలీసు బలగాలు ఏర్పాటుచేసుకున్న తాత్కాలిక షెడ్‌పైకి ఎక్కాడు. టియర్ గ్యాస్ గోళాల ప్రయోగంతో పొగ సోకకుండా చాలా మంది రైతులు గోనె సంచులను కళ్లు, నోటికి అడ్డుపెట్టుకుని అటూ ఇటూ పరుగులు తీశారు. పోలీసులు నీటి ఫిరంగి వాహనాలను కూడా మోహరించారు. అంబాలా జిల్లా అంతటా నిషేధాజ్ఞలు విధించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు. యాత్ర సాగే తొమ్మిది గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవలను నిలిపివేశారు. దీంతో శుక్రవారం యాత్రను సస్పెండ్ చేస్తున్నట్లు రైతు సంఘం నేత సర్వన్‌సింగ్ పంధేర్ ప్రకటించారు. గాయపడిన ఆరుగురు రైతులను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సమావేశమై తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తాయన్నారు. ట్రాక్టర్‌ట్రాలీలను తీసుకురాకుండా యాత్ర చేపడితే తమకు అభ్యంతరం లేదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు చెందిన బీజేపీ నేతలు ప్రకటించారని.. ఇప్పుడు పాదయాత్రను కూడా అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇంకోవైపు.. ఖనౌరీ వద్ద చేపట్టిన తన ఆమరణ దీక్షను సంయుక్త కిసాన్ మోర్చా నేత జగ్జీత్‌సింగ్ దల్లెవాల్ శుక్రవారం కూడా కొనసాగించారు. కనీస మద్దతు ధరకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని.. రైతు రుణాలను మాఫీ చేయాలని.. రైతులకు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని.. అన్నదాతలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని.. కరెంటు చార్జీలు పెంచకూడదని.. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించాలని.. 2020–21లో ఉవ్వెత్తున జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని.. యూపీలోని లఖీంపూర్ ఖేరీలో 2021లో చోటుచేసుకున్న హింసాకాండ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు శంభు, ఖనౌరీ వద్ద మకాం వేసి ఉద్యమిస్తున్నారు. ఫిబ్రవరి 18న కేంద్రప్రభుత్వ ప్రతినిధులు వారితో చర్చలు జరిపారు. ఆ తర్వాత వారి వద్దకు ఎవరూ రాలేదు. కాగా.. 'చలో ఢిల్లీ' యాత్రకు జైరాం రమేశ్ మద్దతు ప్రకటించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలన్నారు.

## కన్నడనాట మళ్లీ కుర్చీలాట!

బిగుసుకొంటున్న నేపథ్యంలో అధిష్ఠానం కూడా ముఖ్యమంత్రి మార్పునకు యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే, పాలనను, ప్రజాక్షేమాన్ని, గ్యారెంటీల అమలును పక్కనబెట్టి ముఖ్యమంత్రి పదవి కోసం కాంగ్రెస్ నాయకులు ఇలా కుస్తీ పడటమేంటని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. డీకే శివకుమార్‌ను ఇటీవల ఓ జాతీయ మీడియా ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో యాంకర్ ఆయన్ని ప్రశ్నిస్తూ.. 'కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. మరి జీవితాంతం ఇలాగే డిప్యూటీ సీఎంగానే కొనసాగుతారా?' అని అడిగారు. దీనిపై డీకే స్పందిస్తూ.. 'ఎప్పుడూ డిప్యూటీగా నేను ఎందుకు ఉంటా? రాష్ట్రంలో పార్టీ గెలిచిన వెంటనే మా (సీఎం సిద్ధరామయ్యను ఉద్దేశిస్తూ) మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది.

## ఆ 45 టీఎంసీలూ ఏపీవే

గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించే ఒప్పందం 1978 ఆగస్టు 4న ఉమ్మడి రాష్ట్రంలోనే బేసిన్‌లోని రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిందన్నారు. గోదావరి జలాలను మళ్లించే ప్రాంతం, మళ్లించిన జలాలను వినియోగించుకునే ప్రదేశం రెండూ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నందున.. మళ్లించిన గోదావరి జలాలకుగానూ కృష్ణా జలాల్లో అదనంగా దక్కే 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్‌కే దక్కాలని తేల్చిచెప్పారు. గోదావరి నుంచి 80 టీఎంసీలను మళ్లిస్తే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా బేసిన్‌లో 45 టీఎంసీల లభ్యత అదనంగా ఉందన్నది వాస్తవమేనా అని తెలంగాణ న్యాయవాది ప్రశ్నించగా.. ఆ అంశాన్ని ట్రిబ్యునల్ తేల్చాలని గోయల్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 11వ షెడ్యూలులో ఏఎమ్మార్పీ (ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు), ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ)లను గుర్తించలేదని తెలిపారు. ఎస్సెల్బీసీ పూర్తయ్యేంత వరకూ ఏఎమ్మార్పీ ద్వారా నీటిని వాడుకోవచ్చునని, ఎస్సెల్బీసీ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు జల విస్తరణ ప్రాంతం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలనే ప్రతిపాదన ఉందని చెప్పారు.మీరు రూపొందించిన ప్రాజెక్టుల నిర్వహణ నియమావళిలో విభజన చట్టంలో 11వ షెడ్యూలులోని ప్రాజెక్టులను చేర్చారని, కానీ నెట్టెంపాడు ఎత్తిపోతలను ఎందుకు చేర్చలేదని తెలంగాణ న్యాయవాది అడగ్గా.. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, సాగర్‌కు మాత్రమే ఆ నియమావళిని రూపొందించానని గోయల్ చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుంచి మిగులు జలాలను నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా తరలిస్తారని ఎత్తిచూపారు. సాక్షిగా మీరు స్వతంత్రంగా వాంగ్మూలం ఇస్తున్నట్లు లేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తరఫు సాక్షిగా పూర్తిగా అవాస్తవాలు చెబుతున్నారు కదా అన్న తెలంగాణ న్యాయవాది వాదనను గోయల్ తోసిపుచ్చారు.


## కొత్త నగరం ఫోర్త్‌సిటీ వైపే








# ఇన్వెస్టర్ల చూపు

**ఓపెన్ ప్లాట్లు వద్దు ... ఫామ్ ల్యాండ్స్ ముద్దు అంటున్న ఇన్వెస్టర్లు**

**ఫామ్ లాండ్స్‌లో ఇన్వెస్ట్ బెటర్ అన్నది వినియోగదారుల మాట**

**పచ్చని ఫ్రూట్స్ ప్లాంటేషన్ మధ్య ఫామ్ హౌస్ కట్టుకోవచ్చునంటున్న ఇన్వెస్టర్లు**

**వీకెండ్ సెలవుల్లో కలసపాటి డెవలపర్స్ గ్రీన్ ఫీల్డ్స్‌ఫామ్‌లేఔట్‌లో కస్టమర్ల సందడి**

( వార్త మిర్రర్ ప్రతినిధి -గణేష్ సాగర్)

తెలంగాణ ప్రభుత్వం కొత్త నగరంగా ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీ గా ప్రతిష్టాత్మకంగా, శరవేగంగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంలో ఇన్వెస్ట్ చేయడానికి దేశ నలుమూలల నుంచి ఫోర్త్ సిటీ రావడం జరుగుతుంది. భూమి కొనుగోలు ఇన్వెస్టర్ల చూపు మాత్రం మహేశ్వరం మండలం వైపు మళ్ళింది, ఆ ప్రాంతంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం తో ఇన్వెస్టర్లు మాత్రం అప్రూవల్ ఓపెన్ ప్లాట్స్ ధర 23000 /నుంచి 26000/ వరకు ఉండడంతో ఇన్వెస్టర్ల చూపు ఫామ్ లాండ్స్ వైపు మళ్ళింది, ఎన్నో రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో పచ్చని వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా గడపచ్చని,ఫామ్ హౌస్ నిర్మించుకొని వారాంతర సెలవుల్లో కుటుంబ సభ్యులతో సరదాగా గడపచ్చని. సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, పేద మధ్యతరగతి ప్రజలు ఫామ్ లాండ్స్ పైనే మక్కువ చూపుతున్నారు, ఇటీవల మహేశ్వరం మండలంలో కలసపాటి డెవలపర్స్ 4 వ వెంచర్ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ హౌస్ లో ఇన్వెస్ట్ చేయడానికి వారాంతల సెలవుల్లో రాష్ట్ర నలుమూలల నుంచి ఇన్వెస్టర్లు సందడి చేస్తున్నారు కారణం శ్రీశైలం నుంచి తిమ్మాపూర్ రోడ్డు 200 ఫీట్ల రోడ్లు ఏర్పాటు చేయడం, ఔటర్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలో ఉండడం, విప్రో సెర్ప్ అతి సమీపంలో ఉండడం, భాగ్యనగరంలోని గచ్చిబౌలి నుంచి కానీ ఎల్బీనగర్ నుంచి 35 నిమిషాల సమయంలో ఫామ్ సైట్ కు చేరుకోవచ్చు కాబట్టి ఇన్వెస్టర్లు కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ పై



మక్కువ చెబుతున్నారు. గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ కస్టమర్ లు 15 రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ చూసి తనకు నచ్చిన పండ్లను తెంపుకొని తినుకుంటూ సైట్ విజిట్ చేయడం ఇది ఒక అద్భుతం అని అంటున్నారు కలసపాటి డెవలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్ లు ఈ అద్భుత అవకాశాన్ని కస్టమర్లు సంప్రదించాల్సిన నెంబర్. ?? 9246576751

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యందే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయ వ్యవస్థ, న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీఈటీ తరహాలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలను గుర్తించే వారిని కచ్చితంగా నియమించుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలు పట్టుబడితే యాజమాన్యాల్ని బాధ్యుల్ని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతోందని, ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా 4 కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు.నాడు పోలీసులు రాజకీయ ఒత్తిళ్లు, ఆదేశాల మేరకే పని చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పైరవీలకు తావు లేకుండా సమర్థతను బట్టి వారికి తగు హోదా కల్పించామని చెప్పారు. పైరవీలకు ఆస్కారం లేకుండా పాలనను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేశామన్నారు. "నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకప్పుడు, హత్యలు, రేప్‌లు, ఆర్థిక నేరాలు ఉండేవి. ఇప్పుడు సైబర్, డ్రగ్స్ నేరగాళ్లు కనిపిస్తున్నారు. వీరిని కట్టడి చేసేందుకు కఠినంగా వ్యవహరించాలి. అలాగే, ఇప్పుడు బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరుతున్నారు. ఆక్టోపస్, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ తరహాలో వీరిలో కొందరికి డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వండి" అని సూచించారు. సైబర్ నేరాల్లో గత ఏడాది రూ.12 కోట్లు రికవరీ చేస్తే ఈ ఏడాది రూ.100 కోట్లు చేశారని తెలిపారు. ప్రమాదకర సింథటిక్ డ్రగ్స్ తెలంగాణను పట్టిపీడిస్తున్నాయని, అందుకే టీజీ న్యాబ్ ఏర్పాటు చేశామని, వందలాది మంది సిబ్బందిని కేటాయించామని, దాంతో, మత్తు పదార్థాలు విక్రయించే వారు రాష్ట్రంలోకి రావాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యసనం కాలేజీల్లోనే కాకుండా స్కూళ్లకూ పాకిందని, పిల్లలు మత్తుకు బానిసలైతే అభివృద్ధికి భంగం కలుగుతుందని, దీనిపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన అంబేద్కర్‌ను నాటి నుంచి నేటి వరకు అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై అక్కసుతోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్‌లోని మహానుభావుడి 125 అడుగుల విగ్రహాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని, వర్ధంతి నాడు దండ వేయడం కాదు కదా..? కనీసం శుభ్రం కూడా చేయకుండా వదిలేసి కుసంస్కారాన్ని చాటుకున్నదని నిప్పులు చెరిగారు. బోధించు, సమీకరించు, పోరాడు అని చెప్పిన అంబేద్కర్ మార్గంలో కేసీఆర్ సబ్బండ జనులను ఏకంచేసి ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణను సాధించి పదేండ్లలో అన్నింటా ముందుంచారని, హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తుతో బాబాసాహెబ్ మహా విగ్రహాన్ని నిర్మించి ఆయన మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ సమక్షంలో ఆవిష్కరించారని గుర్తుచేశారు.తెలంగాణ పాలనా సౌధం సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టి సమున్నతంగా గౌరవించారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాస్తూ పాలనసాగిస్తున్నదని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, పార్టీ ముఖ్యులతో కలిసి బాబా సాహెబ్ చిత్రపటం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌పై, బీఆర్ఎస్‌పై కోపంతోనే సీఎం రేవంత్‌రెడ్డి అంబేద్కర్ జయంతి, వర్ధంతి, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అతి ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని చెప్పా రు. అక్కడికి వెళ్లి శు భ్రం చేసి నివాళులర్పిద్దామనుకున్న తమపై నిర్బంధం విధించి అడ్డుకుంటుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధుకు బదులు అభయహస్తం స్కీం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రేవంత్‌రెడ్డి, ఏడాదైనా ఎందుకు తేలేదని కేటీఆర్ నిలదీశారు. విద్యతోనే వికాసం వస్తుందని నమ్మి కేసీఆర్ ప్రభు త్వం అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం తెచ్చి ఏడువేల మం ది దళితబిడ్డల విదేశీ చదువులకు బాటలు వేసిందని గుర్తుచేశారు. కానీ వారికి రెండో విడుత స్కాలర్‌షిప్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. వారు విదేశాల్లో అల్లాడుతుంటే పట్టించుకోని సర్కారు, దళితబంధు అడిగిన వారిపై కేసులు పెడుతున్నదని దుయ్యబట్టారు. 'ఇదేనా అంబేద్కర్‌కు ఈ సర్కారు ఇచ్చే నివాళి? ఇదేనా దళితులపై మీకున్న ప్రేమ?' అని నిలదీశారు.

**మేం ఎవరెస్ట్ ఎక్కిస్తే మీరు పాడెక్కిస్తున్నరు**

నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించే కేసీఆర్ వెయ్యి గురుకులాలను స్థాపించారని, నాడు వారిని ఎవరెస్ట్ శిఖరం ఎక్కిస్తే, నేడు రేవంత్ ప్రభు త్వం పాడెనెక్కిస్తున్నదని కేటీఆర్ నిప్పులుచెరిగారు. 12 నెలల్లో 48 మంది గురుకుల విద్యార్థుల మరణమే ఇందుకు నిదర్శమని చెప్పారు. 'దళిత పిల్లలు విద్యనభ్యసిస్తున్న గురుకులాలను నిర్లక్ష్యం చేయడమే మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళా?' అంటూ ప్రశ్నించారు. గురుకులాల స్థితిగతులను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ గురుకుల బా టను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, విద్యార్థినేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రె స్ ప్రభుత్వ దోపిడీని ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 12 గంటల పాటు నిర్బంధించిందని దుయ్యబట్టారు.

**నెలరోజులు అసెంబ్లీ నిర్వహించాలి**

చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్‌కు నమ్మకముంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలను నెలరోజులు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటన మొదలుకొని రైతుల ఆత్మహత్యలు, 420 హామీల వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షోభం ఇలా ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. 'రేవంత్‌రెడ్డీ..మా పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి పదవికి గౌరవం కూడా ఇవ్వబోం' అంటూ తేల్చిచెప్పారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ తరహాలో ఆయనకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధిచెప్తామని హెచ్చరించారు.





# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మందమర్రి డిసెంబర్ 6 :వార్త మిర్రర్ ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సింగరేణి పార్కులో శుక్రవారం నేషనల్ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగపిండి రాంచందర్ హాజరై బాబా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని,రాజ్యాంగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. రాజ్యాంగం పలాలు కులమతాలకు అతీతంగా అందరికీ అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అంబేద్కర్ సేన జనరల్ సెక్రెటరీ తుంగపిండి రాజేష్ కుమార్, కొలుగురి విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పసునూరి రమేష్, మండల అధ్యక్షులు జూల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కొలిపాక సాంబయ్య, మైనార్టీ కోఆర్డినేటర్ అక్రమ్ బాబా, మాస్ శ్రీనివాస్, భీమ్ గణేష్, సలహాదారులు తుంగ పిండి రాము లు పాల్గొన్నారు

# దొంగ మల్లన్న జాతరకు వేళాయె..! ఈనెల 30 వరకు ఉత్సవాలు

తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : దేవుడిని భక్తితో కొలుస్తాం... కోరిన కోరికలు తీర్చాలని ఆరాధిస్తాం. కానీ జగిత్యాల జిల్లాలో దేవున్ని దొంగ మల్లన్నగా భావిస్తూ పూజిస్తారు. షష్టి మల్లన్నగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా ఇలవేల్పుగా విరజిల్లుతున్న దొంగమల్లన్న జాతర ప్రారంభమైంది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా.. షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది. ఈనెల 6 నుంచి 30 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. భక్తిశ్రద్ధలతో దండివారంతో బోనాలు సమర్పిస్తారు.



**జాతర విశిష్టత...**

ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు.

**నేడు (శుక్రవారం)స్వామి వారి కళ్యాణం...**

డిసెంబర్ 6న రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణం, 7న దండి వారం, 9న సోమవారం నాగవెల్లి (పెద్దపట్నం), అగ్ని గుండాలు, 11నుంచి ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది. చివరి రోజు ఈనెల 30న సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండిహవనం, పూర్ణాహుతితో జాతర ముగుస్తుంది.

**ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..**

దండి వారంతో ఈనెల 30 వరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**ఇబ్బందులు ఉండొద్దు - జిల్లా ఎస్పీ**

ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

- తిరుమల శంకర్ వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి

# ప్రాథమిక విద్య దేశ నిర్మాణంలో ప్రామాణికం

**ఫోర్ సైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు మెరుగులు.. విద్యార్థులకు దుస్తులు బ్యాగులు క్రీడా సామాగ్రి అందజేత మండల విద్యాధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఫౌండేషన్ సభ్యులు**






నేరేడు గోమ్ము డిసెంబర్ 06 వార్త మిర్రర్ :ప్రాథమిక విద్య ప్రామాణికమని విద్యార్థి దశ నుండి దేశ నిర్మాణం లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగడానికి దోహదపడేది మొదటగా ప్రాథమిక పాఠశాలలను ఫోర్ సైట్ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్ము మండలం చర్ల తండా లో శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోర్ సైట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు బ్యాగు లు క్రీడా సామాగ్రిని ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ శ్రీధర్, ఎస్సై సతీష్ లు ముఖ్య అతిథులుగా అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘు మాట్లాడుతూ చర్ల తండా గ్రామంలో ఫోర్ సైట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాలకు రంగులు వేయించడం పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదిలో స్కూల్ బెంచిలను ఏర్పాటు చేశారు అని వారు తెలియజేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఫౌండేషన్ స్థాపించిన తర్వాత గొప్ప లక్ష్యంతో ముందుకెళ్లాలని సదుద్దేశంతో చిన్నతనంలో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువు (రఘుఎంఈఓ) ఆశీస్సులతో ప్రాథమిక పాఠశాలలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి విద్య మంచి వాతావరణం అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామని ఫోర్ సైట్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్ శివకుమార్ శివరాజ్ లు అన్నారు. మండల విద్యాధికారి రఘు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐజాక్ వారి సహాయ సహకారాలతో ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించామని వారు తెలియజేశారు..ప్రాథమిక విద్యను ప్రతి గ్రామంలో అందించాలన్న దృఢ సంకల్పంతో ఫోర్ సైట్ ఫౌండేషన్ తరపున పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలకు లోటు లేకుండా ప్రాథమిక పాఠశాలను రూపు దాల్చాలన్న సదుద్దేశంతో ముందుకెళ్తున్నామని ఫౌండేషన్ వారు తెలియజేశారు. రానున్న రోజులలో మరికొన్ని ప్రాథమిక పాఠశాలలను మెరుగుపరిచే దిశగా ముందుకెళ్తామని వారు తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఎంఈఓ లు ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కొండమల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ చందంపేట ఎంఈఓ చంద్ర నాయక్ నేరేడు గొమ్ము కాంప్లెక్స్ హెచ్ఎం టి శ్రీనివాస్ పోలేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సామ్యా నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పరంగాన్ మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు జగత్ నసీరుద్దీన్ సిఆర్పిలు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ డిండి మండల ప్రధాన కార్యదర్శిగా మీసాల రజినీకాంత్ ఎన్నిక

డిండి డిసెంబర్ 06 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా డిండి మండలం యువజన కాంగ్రెస్ నూతన కమిటీలను ప్రకటించారు డిండి మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి గ్రామానికి చెందిన మీసాల రజినికాంత్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తగా కృషి చేస్తానని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానని చెప్పుకొచ్చారు . నా ఈ ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నల్గొండ నాయకులు కొర్ర రాంసింగ్, యూత్ కాంగ్రెస్ దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, చెరకుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా నాతో పాటు యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర, జిల్లా, మండల సాయిలలో నూతనంగా ఎన్నికైన యువజన నాయకులందరి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మందమర్రి డిసెంబర్ 6: వార్త మిర్రర్ ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ చెన్నూర్ నియోజకవర్గం ఇన్చార్జి మల్కల్ల రాజేంద్ర ప్రసాద్, ప్రముఖ న్యాయవాది మల్కాళ్ళ కనకయ్య లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు.బాబా సాహెబ్ కృషితోనే అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు దక్కాయని ఆన్నారు.



## నందనవనం కాలనీ లో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా క్యాండిల్ ర్యాలీ

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 6 : హస్తినాపూరం డివిజన్ నందనవనం కాలనీ లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించు కుంటూ..లక్కీ హొటల్ నుcడి నందనవనం కాలనీ.విధులలో క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోగుల నరసింహ, చోలే కార్ అనిత, నల్ల కృష్ణ, మేడి యాదగిరి, దయ్యాల వెంకటేష్, రెడ్డి మాల కృష్ణ, సంగిపేట నరేష్ కుమార్, మేడి మహేష్, జగన్, పోగుల యాదగిరి కింగ్ మధు కె వెంకటేష్ కొంగరీ అశోక్ కొమ్ము ఆనంద్తదితరులుతదితరులు పాల్గొన్నారు



## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీమండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 6:( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసినయోధుడు, సమ సమాజం కోసం పోరాడిన ధీరుడు... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిదుడు.. భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,నారాయణపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల కృష్ణ,నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



## సమానత్వ భారత నిర్మాణానికి జీవితాన్ని త్యాగం చేనన డా.బి.ఆర్.అంబేద్కర్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం శివ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 ...ఉస్మానియా అర్ట్స్ కళాశాల ఆవరణలో ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు,రాజనీతిజ్ఞుడు,భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్వి, తెలంగాణ జాగృతి అధ్వర్యంలో మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్ర పటానికి మాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి కాటం శివ మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడి జీవితం త్యాగం చేసిన మహానేత అని,భారతదేశ స్వాతంత్రానంతరం పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లు మరియు బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టినప్పుడు చాలామంది దానికి అడ్డుపడడం జరిగింది. అయితే అప్పుడు తన న్యాయశాఖ మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా వదిలి పెట్టడం అంబేద్కర్ గొప్పతనాన్ని మనందరం అర్థం చేసుకోవాలని తెలిపారు. బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మన అశోక్ యాదవ్,తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం కార్యదర్శి లింగం,గ్రేటర్ హైదరావాద్ అధ్యక్షుడు ఆనంద్,కమలాకర్ రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాంబాబు యాదవ్,మల్లేష్,సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్‌లో పోలీసుల రూట్ మార్చ్

### చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పోలీస్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్,సీఐ మన్మథ కుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో రూట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సివిల్ పోలీసులతో ఏరియా డామినేషన్ గురించి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వలిగొండ క్రాస్ రోడ్ నుండి తంగడపల్లి క్రాస్ రోడ్ నుండి బస్టాండ్ మీదుగా చిన్న కొండూరు రోడ్డు,శివాజీ నగర్ బిసి కాలనీలో, లాంగ్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. రూట్ మార్చ్ లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 30 మంది, సివిల్ పోలీసులు 20 మంది మొత్తం 50 మంది సిబ్బందితో రూట్ మార్చ్ నిర్వహించారు. ముందు రాబోయే కాలంలో అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ కమాండెంట్ వినోద్, పూజారి, రాజు, చౌటుప్పల్ సబ్ ఇన్ స్పెక్టర్ లు యాదగిరి, కృష్ణమల్లు యాదవ రెడ్డి ఏఎస్ఐలు కరుణాకర్, జానయ్య తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

### అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బోదులస్వామి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06 : చౌటుప్పల్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఉన్న విగ్రహం వద్ద భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహానీయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పరిషత్ దాన్ని కులం కషంగా పరిశీలించి 1949 సంవత్సరం నవంబర్ 26న ఆమోదించింది. 1950 జనవరి 26వ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నాటి నుంచి భారత గణతంత్ర దేశంగా మారింది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రాత్మక సందర్భానికి నవంబర్ 26 వ తేదీకి 75 ఏళ్ల పూర్తవుతున్నాయి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన విధంగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దళిత సంఘాల నాయకులు బోదుల నరసింహ, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, పస్తం గంగ రాములు, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, పస్తం శంకరయ్య, బోదుల రామచంద్ర,ఆరుట్ల లింగస్వామి, పురు శంకరయ్య, ఉదరి నరేష్ ,బోదుల స్వామి, బోదుల పరమేష్, కామిశెట్టి భాస్కర్, దొడ్డి రాములు, ఎర్రసాని సతీష్, ఉదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్, నందగిరి భీమయ్య,

# భూనిర్వాసితులకు అండగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,శ్రీరాములు అందెల

### అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదు - చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం కెవిఆర్ ,శ్రీరాములు అందెల



కందుకూరు ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 6 : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాములు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



### అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారతరత్న డా.బిఆర్ అబెడ్కర్ ఎంతో కృషి: డా.జంపాల రాజేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6... దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేసిన మహానీయుడు అని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్ పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఓయూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంపాల రాజేష్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడంజరిగిందన్నారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెడ్ అందించిన భావనతో కేంద్ర బ్యాంకు ఏర్పాటయ్యింది. జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. బాబాసాహేబ్ వర్ధంతి కార్యక్రమం లో రంగ సాయి బట్, కొమ్మనబోయిన సైదులు యాదవ్, శేశి భూషణ్, వెంకట్ ,బాలు, బచ్చన్న, యూనివర్సిటీ పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే అరెస్టుల

### రాష్ట్రంలో దుర్మార్గపు పాలన

### బిఆర్ఎస్ నేతల అరెస్టులు అక్రమం

### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి.కడ్తాల్ డిసెంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి :- ప్రశ్నిస్తే కేసులు నిలదీస్తే అరెస్టులు అన్నట్లు గా రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని రాష్ట్ర ఎల్ హెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నాయకులను వరుసగా అరెస్టు చేస్తున్నారని ఫైరయ్యారు. ప్రతిపక్షాల పైన కాకుండా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి పోలీసులతో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి మా ప్రాంతపు ముఖ్యమంత్రి అయినందుకు గర్వపడ్డామని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మా ప్రాంత ముఖ్యమంత్రి ని తిడుతుంటే సిగ్గుపడుతున్నామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలోనే తనను 11 సార్లు అరెస్టు చేశారని మండిపడ్డారు. పనికిమాలిన పనులను మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, తులసి రామ్ శ్వేతాబునాథ్, మాజీ ఎంపిటిసి గోపాల్, నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ డైరెక్టర్ సేవ్య నాయక్ నరసింహ పాండు అంజి కృష్ణ శ్రీను రమేష్ హెచ్ఆర్ మహేష్ మాదారం మహేష్ మల్లేష్ సురేష్ నాగార్జున రాజు భీమన్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### గుగ్గిళ్ల గ్రామంలో ఘనంగా ఫ్రెండ్స్ యూత్ క్యాషియర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూత్ క్యాషియర్ చెప్యాల రజినీకాంత్ జన్మదిన వేడుకలు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆదేశానుసారం , ఉపాధ్యక్షులు కేడిక రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల లక్ష్మణ్ గౌడ్, చిట్యాల సాయి, మాసం రాకేష్,సాధిక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



### బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06 : చౌటుప్పల్ మండల కేంద్రంలో రాజీవ్ స్మారక భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహానీయుడు అంబేద్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదంతరం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం కోసం తన భార్య పిల్లల ను త్యాగం చేసి దేశానికి భారత రాజ్యాంగాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఎండి ఖయ్యూం, ఊదరి అచ్చయ్య, ఉదరి నరసింహ, ఉదరి శ్రీనివాస్,రాచకొండ భార్గవ్, తిగుళ్ల చంద్రయ్య, పెద్దగోని రమేష్ గౌడ్, అంగోత్ శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడ్ మనోహర్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని చౌటుప్పల మున్సిపాలిటీ లింగోజిగూడెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు దోహద పడిందని, దీనివల్ల దేశ ప్రజలందరి సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, పాలకుర్ల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, శ్రీశైలం, బోయ సంజీవ, కడారి ఐలయ్య, లగోని పాండు గౌడ్, పబ్బు వంశి గౌడ్, ఉదరి రంగయ్య, పర్నె శ్రీనివాసరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాతరాజు శంకర్, పర్నె అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలి ::: దళిత సంఘాల నాయకుడు బోయ రామచంద్రం

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 06 : అంబేద్కర్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామ చంద్రం అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశ మందిరం లో ఏమ్మార్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో అవమానాలు, అసమానతలు, అంటరానితనం ఎదుర్కొని, తన జీవితాన్ని త్యాగం చేసి ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగం రాసి భారత దేశంలో ని దళితుల కు, బడుగు బలహీన వర్గాల కు, మహిళలకు స్వేచ్ఛ, హక్కులు సాధించి పెట్టిన మహెూన్నత మైన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహాజన్, నాయకులు చింతల సాయిలు,మాజీ ఎంపీటీసి బోయ ఇందిర సంజీవ, ఊదరి నర్సింహా, ఎర్ర శంకర్, కట్టెల లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, బర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్లాంట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ముగ్గురు మంత్రులు





మిర్యాలగూడ డిసెంబర్ 6 :-( వార్త మిర్రర్): ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేసిన మంత్రులు..పవర్ యూనిట్-2 ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఒక సంవత్సర పరిపాలన పూర్తి చేసుకున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజలందరూ విజయోత్సవాలు చేసుకుంటున్నారని అన్నారు.సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు కొనసాగుతున్నాం.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంగా డెవలప్మెంట్ వెల్ఫేర్ ఇంక్లూజివ్ లో సోషల్ జస్టిస్ మా మూల సిద్ధాంతాలు దీని ప్రకారమే ఒక సంవత్సరం అదే కదా అని పద్ధతిలో మరో నాలుగు సంవత్సరాల పరిపాలన కొనసాగించబోతున్నాం అన్నారు.ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడం భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం సంతోషదాయకం, కూడా ఇది జిల్లా చరిత్రలో నిలబడబోతుందని ఆయన అన్నారు. తదనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ముఖ్యమంత్రి నీటి విడుదల చేయనున్నారు అని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సంవత్సర కాలంలో నీటిపారుదల, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# హెచ్పీవీ వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలం



. విశాఖపట్నం వార్త మిర్రర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్ తోనే మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలమని కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద అన్నారు.చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ సంయుక్తంగా కోటవీధి సమీపంలోని ఫిషర్ మెన్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన క్యాన్సర్ నియంత్రణ హెచ్. పి. వి. వ్యాక్సిన్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ 9 నుండి 14 ఏళ్ల లోపు వయస్సు ఉన్న జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ఎంతో అవసరమని అన్నారు. 40 ఏళ్ల వరకు వ్యాక్సిన్ వేసుకోవచ్చని, గర్భిణీలు, అనారోగ్యంగా ఉన్నవారు వాక్సిన్ వేసుకోరాదన్నారు. భారతదేశంలో 25 శాతం మంది మహిళలు గర్భాశయ ముఖద్వార కాన్సర్తో చనిపోతున్నారని ఈ వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ ను తరిమికొట్టగలమని చెప్పారు.ఈ వ్యాక్సిన్ పై అవగాహన పెంచుకోవాలని ఆరు నెలల తర్వాత మరో డోసు వేయించుకోవాలని తెలిపారు.హెచ్పీవీ వ్యాక్సిన్పై అన్ని వర్గాల్లోనూ అవగాహన ఉండాలని ముఖ్యంగా మీడియా ఈ విషయమై విస్తృత ప్రచారం చేసినట్లయితే సమాజానికి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఇప్పటికే హెచ్.పి.వి వైరస్ వ్యాక్సిన్ శిబిరాలు వరుసగా నిర్వహిస్తున్నామని జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలని నిర్ణయించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని చెప్పారు.14 ఏళ్ల దాటిన ఆడపిల్లలైతే మూడో డోస్ కూడా వేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ తోనే సాధ్యమన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ శిబిరాన్ని ఏర్పాటుచేసిన డాక్టర్ షిరీన్ రహమాన్ ను అభినందిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ముదావహమన్నారు.మున్ముందు మరిన్ని సమాజహిత కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్వహిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరం అన్నారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద సహకారంతో జర్నలిస్టుల కోసం మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. క్యాన్సర్ వ్యాక్సిన్ శిబిరం నిర్వహణకు సహకరించిన షిరీన్ రహమాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీరం ఇన్స్టిట్యూట్ మేనేజర్ రాంరతన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు చైతన్య స్రవంతి ప్రతినిధులు రుకుయాభాను, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సుమారు 50మందికి పైగా జర్నలిస్టుల పిల్లలు ఈ వ్యాక్సిన్ వేయించుకొన్నారు

# మిర్యాలగూడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఎమ్మెల్యే బిఎల్ఆర్ నివాళులు





మిర్యాలగూడ డిసెంబర్ 6:- (వార్త మిర్రర్) బడుగు బలహీనర్గాల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడకన వెళ్లి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత చైతన్య మూర్తి మాత్రమే కాదన్నారు.న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు, గొప్ప పరిపాలన ధక్షకుడు, రచయిత ఆయనొక బహుముఖ ప్రజ్ఞావంతులు,దేశ భవితకు ఆయన ఆలోచనలు, వారి నిర్ణయాలు నేటికీ మూలాధారేనని అన్నారు. వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో భాగస్వామ్యం వహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదని అన్నారు.అంబేద్కర్ మన దేశ కీర్తి వారి జీవితాన్ని, ఆశయాలను భవిశ్యత్తు తరాలకు బోధించాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, పొదిలా శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, గాయం ఉపేందర్ రెడ్డి, కాంతారెడి, బసవయ్య గౌడ్, తాళ్లపల్లి రవి, ఉబ్బపల్లి కాషయ్య, కొండలు, కౌన్సిలర్ల కొమ్ము శ్రీనివాస్, మండ సైదులు, పందిరి అనిత, వార్డు ఇన్చార్జి షేక్ అబ్దుల్లా, బాల్గురి శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# దేవరకొండ ఆదర్శ పాఠశాలను విద్యార్థి సంఘాలతో తనిఖీ

## పాఠశాలలో భోజనం చేసిన తాసిల్దార్,ఎంఈఓ,దేవరకొండ సీఐ

దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ, జనసేనా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు దేవరకొండ లో మోడల్ పాఠశాలలో గురువారం నాడు జరిగినటువంటి ఫుడ్ పాయిజన్ ఘటనపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించాలని దేవరకొండ ఎంఈఓ,ఎమ్మార్వో సీఐ నరసింహులు తో మోడల్ పాఠశాల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులపై పాఠశాల లోని సిబ్బంది మాట్లాడి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. ఈ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ విద్యాధికారులతో మాట్లాడుతూ ఇప్పటికైనా నల్గొండ జిల్లాలోని జరుగుతున్న పై వెంటనే చర్యలు తీసుకుని ఈ దేవరకొండ నియోజకవర్గం లో గురుకుల రెసిడెన్షియల్స్ మరియు మోడల్ పాఠశాలలో పంపించినటువంటి కొత్తబియ్యంని వెంటనే తొలగించి మంచి బియ్యం ని పంపించి విద్యార్థుల కాపాడాలని కోరారు.గతంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న దేవరకొండ మాతృనాయక్ కి ఎన్నోసార్లు ఆహారంలో విషయంలో తెలియజేసిన పట్టించుకోకపోవడం బాధాకరం మరొకసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే ఏబీవీపీ డీఈఓ ఆఫీస్ ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ సేవలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్,నగర జాయింట్ సెక్రెటరీ మేడమునిసంతోష్, ఎస్కే ఆసిఫ్, ఉమర్ ఫరూక్, భాను ప్రసాద్, ప్రవీణ్, ప్రేమ్, భరత్, హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.





## డిబిఎస్ఏ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 6....రాజ్యాంగ నిర్మాత, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియ యూనివర్సిటీలో డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ అధ్యక్షతన,వివిధ విద్యార్థి సంఘాల సమక్షంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.నలిగంటి శరత్ చమార్,టి.ఎస్.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంపాల రాజేష్ ,టి.ఎస్.జె.ఏ.సి చైర్మన్ డా. రుద్రవరం లింగస్వామి ,బి.ఎస్.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేల్పుల సంజయ్,,టి.ఎస్.పి జె.ఏ.సి వ్యవస్థాపక అధ్యక్షుడు వలిగొండ నర్సింహ,డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,డి.ఎస్.పి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్,అశోక్ యాదవ్,ఎస్.ఎస్. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, టి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి వేంకట్,ఆదివాసీ విద్యార్థి సంఘం అన్సర్,ఇఫ్లూ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల అధ్యక్షుడు పోరిక వికాస్,ఎం.ఎన్. ఎస్ రమేష్, కల్వకుర్తి కంటెస్టెంట్ ఎం. ఎల్.ఏ, జాతీయ యూత్ పార్లమెంట్ అవార్డు గ్రహీత వినయ్ విప్లవ్, డి.బి.ఎస్.ఏ విద్యార్థి నాయకులు కాసర్ల సైదులు, అజయ్, అంజి, రవీందర్, మహేష్, సురేష్,విజయ్,అనిల్,కాందాన్ మీడియా సతీష్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ అస్తిత్వంతో ఆటలు ఆడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### ఆత్మగౌరవం కోసం పోరాడిన గడ్డను అవహేళన చేసేల విగ్రహ మార్పు

### మరో ఉద్యమానికి సిద్ధమవుతాం: తెలంగాణ ఉద్యమ నేత నీళ్ల లింగస్వామి గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ తల్లిని మార్చి చేతి గుర్తును పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తెలుసుకోవాలని అసహించుకుంటున్నారు అన్నారు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక.! అయినా బతుకమ్మను తీసేసి పార్టీ గుర్తును పెట్టడం ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలతో ప్రజలు మండిపడుతున్నారని అన్నారు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణ ఉద్యమ ద్రోహులకు అవకాశం లేదని అన్నారు తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు తెలంగాణ ఉద్యమ నేత నీళ్ల లింగ స్వామి గౌడ్



## వైజాగ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ యూనిఫామ్ అందజేత

నేరేడు గోమ్ము డిసెంబర్ 06 వార్త మిర్రర్: నేరేడు గోమ్ము మండలం పెద్దమనిగల్ సెక్టార్ లోని వైజాగ్ కాలనీ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ప్రీస్కూల్ యూని ఫారం ను అర్థం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అంగన్వాడీ టీచర్ సువార్త గ్రామ పెద్దలు ఏసురత్నం సోములు అప్పారావు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ : భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ టిఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ పొట్ట మురళి మాదిగ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు అయిందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ ఎంతగానో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్ చాట్ల ప్రశాంత్ కుక్కల మల్లయ్య పగిడిమర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ భారత నిర్మాణానికి జీవితాన్ని త్యాగం చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్

### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం శివ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 ...ఉస్మానియా అర్ట్స్ కళాశాల ఆవరణలో ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు,రాజనీతిజ్ఞుడు,భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్వి, తెలంగాణ జాగృతి అధ్వర్యంలో మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్ర పటానికి మాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి కాటం శివ మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడి జీవితం త్యాగం చేసిన మహానేత అని,భారతదేశ స్వాతంత్రానంతరం పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లు మరియు బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టినప్పుడు చాలామంది దానికి అడ్డుపడడం జరిగింది. అయితే అప్పుడు తన న్యాయశాఖ మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా వదిలిపెట్టడం అంబేద్కర్ గొప్పతనాన్ని మనందరం అర్థం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మన అశోక్ యాదవ్,తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం కార్యదర్శి లింగం,గ్రేటర్ హైదరావాద్ అధ్యక్షుడు ఆనంద్,కమలాకర్ రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాంబాబు యాదవ్,మల్లేష్,సూర్య ప్రకాష్ పాల్గొన్నారు

# భూనిర్వాసితులకు అండగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందెల శ్రీరాములు

### అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదు

### రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం కెవిఆర్ మరియు శ్రీరాములు అందె



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 6 : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను ఈరోజు లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాములు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో కుర్చీలు బహుకరణ



దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :: అంగన్వాడి సెంటర్లు చిన్నారులకు ఎంతో ఉపయోగకరంతో పాటు ప్రీస్కూల్ విద్య అందుతుందని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు సిరందాసు కృష్ణయ్య జన్మదిన పురస్కరించుకుని 30 కుర్చీలు పలకలు అందించారు . ఈ సందర్భంగా దాత శిరందాసు కృష్ణయ్య మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు సౌకర్యార్థం కుర్చీలు అందజేశానని భవిష్యత్తులో సైతం ఊరి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజుని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి సభ్యులు కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాస్, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ లక్ష్మణ్ కుంచకూరి, దినేష్ లకుమారపు మల్లయ్య సూపర్వైజర్ ఎన్ రాధా సి .పద్మ,అంగన్వాడీ1, టీచర్స్ దువ్వ రాజమణి, 2 , పూనమాణి , మాజీ సర్పంచ్ ప్రభాకర్ రావు ,వెంకటేష్ గౌడ్ ,అలపాటి లక్ష్మయ్య ,పావురాల కొండలు జల్లా నరసింహ,ఆకుల కాశయ్య ,అంకురి ఇద్దయ్య, నూనె సురేష్ ,కుకుడాల పాండు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



కొండమల్లేపల్లి డిసెంబర్ 06 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళితరత్న డాక్టర్ బుర్రి వెంకన్నజిల్లా కన్వీనర్ మద్దిమడుగు బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన అందరి చీకటి బతుకుల్లో వెలుగు నింపిన గొప్ప మహనీయుడు కోలిపోయిన ఈరోజు అనే వారి సేవలను గుర్తు చేసుకున్నారు అంతేగాక అతను మరణించినా కూడా భారత రాజ్యాంగం రూపంలో బ్రతికే ఉన్నాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధర్మాపురం శ్రీనివాస్ దేవరకొండ నియోజకవర్గం సహాయ కార్యదర్శి కందల వెంకన్న కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదర్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన కిన్నెర హరికృష్ణ



దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ రెండవ సారి ఎన్నికైన సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.రాజకీయ గురువు ఎమ్మెల్యే బాలు నాయక్ అడుగుజాడాలో నడుస్తూ, 2007 నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘంమైన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా ఎన్నికైనా కిన్నెర హరికృష్ణ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రోత్సహంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ అంచెలంచలుగా రాజకీయంగా అభివృద్ధి చెందాడు, 4 సంవత్సరాలపాటు ఎన్ ఎస్ యు ఐ లో పనిచేసిన అనంతరం 2012లో యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులుగా పనిచేశారు,. మారుముల ప్రాంతమైన చందంపేట మండలం, తెల్దేవరపల్లి లో గ్రామ రాజకీయాలపైన దృష్టిసారించిన హరికృష్ణ 2013 లో వార్డు సభ్యునిగా, 2019 లో స్వతంత్ర అభ్యర్థి ని సర్పంచ్ గా గెలిపించి తనూ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైయ్యారు, 2019 రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ తెల్దేవరపల్లి ఎంపీటీసీ స్థానం పరిధిలో నలుగురు అధికార పార్టీ సర్పంచ్ లు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించారు, అనంతరం తమ గ్రామానికి ఎంపీపీ పదవి ఇవ్వాలని తన రాజకీయ గురువు ఎమ్మెల్యే బాలునాయక్ దగ్గర పట్టుపట్టి చందంపేట ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించారు. ప్రతి ఎన్నికలలో హరికృష్ణ ఎవరిని పోటీలో నిలిపిన వారి గెలుపు పక్కాఅనే స్థాయి ఎదిగారు. అనంతరం 2020 జాతీయ యువజన కాంగ్రెస్ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో బాలునాయక్ ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించారు. దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు, ర్యాలీలు ఏర్పాట్లు చేస్తూ, తన బాధ్యతగా యువజన కాంగ్రెస్ నీ బలోపేతం చేస్తూ, ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పైన పోరాటలు సాగించి, బాలునాయక్ కి అత్యంత నమ్మకస్తునిలో ఒకనిగా, ప్రధాన అనుచరునిగా ఎదిగిన హరికృష్ణని గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఎమ్మెల్యే బాలునాయక్ మరోసారి అవకాశం కల్పించి పోటీలో ఉంచారు.

## డాక్టర్ బిఆర్అంబేడ్కర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి డిసెంబర్ 06 వార్త మిర్రర్ : రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేడు చింతపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యదగిరి,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా,కోశాధికారి కొండల్ యాదవ్, గోవిందు రవి, మాజీ ఎంపీటీసీలు కాసారపు శ్రీనివాసులు, నర్సింహా,చెట్టుపల్లి రాములు,గార్లపాటి వెంకటయ్య, అరెకంటి జగన్, ఎల్లంకి కిషన్,చెట్టుమల్ల చిరంజీవి తందితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య పనులు మున్సిపల్ చేర్పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్



తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 6 : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజపాలన విజయోత్సవాలలో” భాగంగా కార్యక్రమము తేదీ : 06.12.2024 రోజు తుక్కుగూడ పురపాలక సంఘ%శీ% పరిధిలోని 12వ వార్డు బాలాజీ నగర్ కాలనిలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి ,మరియు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ జపాల భావన సుధాకర్,14వ వార్డ్ కౌన్సిలర్ రాజమోని రాజు గారు, మున్సిపల్ మేనేజర్ టి.పర్వతాలు, వార్డు ఆఫీసర్స్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగి%శీ%ది.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కేతావత్ రమేష్ నాయక్



చందంపేట డిసెంబర్ 06 వార్త మిర్రర్ :యువజన కాంగ్రెస్ ఫలితాలలో చందంపేట మండలం యాపాలపాయ తండా (రేకులగడ్డ) గ్రామానికి చెందిన కేతావత్ రమేష్ నాయక్ దేవరకొండ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కి ప్రత్యేక ధన్యవాదాములు మరియు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదములు.నా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు, నా యొక్క పదవికి సాయి శక్తుల కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంలో ముందుంటారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో చేరే విధంగా చూస్తానని అలాగే నియోజవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు






## బడంగ్పేట్ లో ఉన్నవారికి ఒక న్యాయం లేనివారికి ఒక న్యాయం: రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 6 బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ బీరప్ప కాలనీలో కొన్ని నిరుపేద కుటుంబం 30 గజాలలో ఇల్లు నిర్మాణం చేసుకుంటే ఇక్కడ ఉన్న అధికారులు ఇది అక్రమంగా కడుతున్నారు అని వెంబడి స్పందించి అట్టి నిర్మాణాన్ని తొలగించారు కానీ ఎం సి ఆర్ కాలనీలో అక్రమంగా 153 గజాలలో అక్రమంగా దౌర్జన్యంగా స్థానిక కార్పొరేటర్ నిర్మాణాలు చేసి వ్యాపార సముదాయాలకు అద్దెకు ఇవ్వడం జరిగింది. ఇట్టి అక్రమాలపై ఐదు నెలలుగా గతంలో ఉన్న కమిషనర్ కి ప్రస్తుత కమిషనర్ కి అడిషనల్ కలెక్టర్ కి పలు దఫాలుగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఉన్నవారికి ఒక న్యాయం లేనివారికి ఒక న్యాయం ఇప్పటికైనా స్పందించి వెంబడి చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు



## మీర్ పేటలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 6 : మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు లావణ్య బీరప్ప,పద్మ అంజయ్య, ధనలక్ష్మి రాజ్ కుమార్, నాయకులు దీప్ లల్ చౌహాన్, ప్రభాకర్ రెడ్డి, బల్ రామ్,సిద్ధల భారత్, జామాల్పూర్ బలరాజ్, మీర్ పేట్ యస్.టి సెల్ అధ్యక్షుడు హాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ డిండి మండల ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి వెన్నెల ఎన్నిక



డిండి డిసెంబర్ 06 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా డిండి మండలం యువజన కాంగ్రెస్ నూతన కమిటీలను ప్రకటించారు డిండి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా గా తవకలాపూర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి వెన్నెల ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తగా కృషి చేస్తానని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానని చెప్పుకొచ్చారు . నా ఈ ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారికి , డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్ యూత్ కాంగ్రెస్ దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ తవకలాపూర్ మరియు డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అందరికి కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా నాతో పాటు యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో నూతనంగా ఎన్నికైన యువజన నాయకులందరి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు పార్టీ బలోపేతనికి పనిచేద్దామని అన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, రైస్ మిల్లర్లను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదు

### రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో 153 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది





మిర్యాలగూడ డిసెంబర్ 6:- (వార్త మిర్రర్) : నూతన టెక్నాలజీతో రైస్ మిల్లర్లకు, రైతుకు లాభం జరిగేలా ఉండాలని అందరూ బాగుండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం బాదలాపూర్ గ్రామపంచాయతీ శివారులోని సూర్యతేజ పార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్లులు నూతన టెక్నాలజీ సుమారు రూ.4 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ధాన్యం నిల్వ సైలోలను ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సైలో ఏర్పాటు చేయడం మిల్లర్ కొనుగోలు సామర్థ్యం పెరిగే అవకాశం, కొనుగోలు చేసిన ధాన్యం చెడిపోకుండా ఉండే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో మిల్లుల ముందు ట్రాక్టర్లు బారులు తీరే సమస్య ఉండదని ఆయన తెలిపారు. ఒక్కో సైలో 50,000 బస్తాల ధాన్యం నిల్వ సామర్థ్యం కలిగి ఉండటం మిల్లర్లకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల సంస్థ గాడి తప్పిందని సంస్థ 58,000 కోట్ల రూపాయల నష్టంలో ఉంటే 11,000 కోట్ల రూపాయల వరకు పూడ్చు గలిగామన్నారు. నిర్లక్ష్య పాలనవల్ల రాష్ట్ర ఖజానాపై భారం పడొద్దన్నారు. వానాకాలం సీజన్ లో ఏ రాష్ట్రంలో పండని విధంగా 47లక్షల రైతులు 66.07 లక్షల ఎకరాల్లో వరి 153 లక్షల మెట్రిక్ టన్నులు పండిందని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 35,000 కోట్ల నుండి40,000 కోట్ల రూపాయల మేర చెల్లించమని తెలిపారు. ఎస్ఎల్బిసి సొరంగ పనులు, డిండి ప్రాజెక్టు, మిర్యాలగూడ నియోజకవర్గంలో 5 లిఫ్టులు పూర్తి చేస్తామని, రహదారుల పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. నల్లగొండ కాంగ్రెస్ కంచుకోట అని కంచు కోటగానే ఉందన్నారు. వచ్చే నాలుగేళ్లలో మరింత ప్రగతి చూపుతామన్నారు. ఐకేపి కొనుగోలు కేంద్రాలలో తొలుత కొనుగోలులో కొంత ఇబ్బంది రైతు నుండి దొడ్డ, సన్న రకాలు కొనుగోలు చేశామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు, మిల్లర్లను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో కరీంనగర్ జిల్లా నల్లగొండ జిల్లాలు పోటీ పడి రికార్డు స్థాయిలో పండించారని. రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్ జయిని ప్రకాష్ రావు, జైని మురళీ, పార్టనర్స్ పైడిమర్రి రంగనాథ్, పైడిమర్రి సురేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాల మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, మిల్లర్స్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్, మంచుకొండ వెంకటేశ్వర్లు, రాయిని శ్రీనివాస్, మాశెట్టి శ్రీనివాస్, పైడిమరి నరసింహారావు, గుడిపాటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## బిజెపి కరుణాకర్ ఆధ్వర్యంలో తార్నాకలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 ...డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తార్నాక డివిజన్ బీజేపీ ఎస్సి మౌర్చా డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త గా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.అభివృద్ధి చెందడం అంటే మేడలు,రంగుల భవనాలు కాదు పౌరుల నైతిక అభివృద్దే నిజమైన అభివృద్ధి అని చెప్పిన మహనీయులు అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సరోజ, వేణు, కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, రాముపర్మ, భిక్షపతి యాదవ్, అనూష, రామకృష్ణ, వై. సుబ్బారావు, గునిగంటి కేదారీ తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాద్ ను దేశ రెండవ రాజధాని గా సాధించడమే మా లక్ష్యం డి-జాక్ జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్


### తార్నాకలో ఒకరోజు దీక్షలో కూర్చున్న ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 ....భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ లక్ష్యమైన హైదరాబాద్ దేశ రెండవ రాజధాని గా సాధించడమే తమ భాధ్యత అని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు శుక్రవారం తార్నాక లోని డి-జాక్ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.దేశ రెండవ రాజధాని గా హైదరాబాద్ ను చేయాలని సుప్రీమ్ కోర్టు బెంచ్ ను చెన్నై లో ఏర్పాటు చేయాలని దళిత బహుజన లకు జనాభా ధమాషా పద్దతి లో రిజర్వేషన్తో పాటు అన్ని రంగాల్లో వర్గీకరణ ద్వారా పంపిణీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్క రోజు దీక్ష చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 లో తాను హైదరాబాద్ ను ఏపీ తెలంగాణ రాష్ట్రల కామన్ కాపిటల్ గా కాకుండా సెకండ్ కాపిటల్ చేయాలని 18 సీమాంధ్ర ఎంపీ లతో ఢిల్లీలోని కన్స్టిట్యూషన్ క్లబ్ లో సదస్సు నిర్వహిచ్చానన్నారు. ఆనాడు ఎంపీలు తెలంగాణ రాదనీ చెప్పారని దక్షిణాది ని బలహీనం చేయడానికయినా ఏపీ విభజించి యూపీ విభజించలేదని ఎందుకంటే ఉత్తరాది ఆది పత్యం అన్ని రంగాల్లో ఉండాలంటే యూపీ లో 80 అందుకే పీఎం స్పీకర్ రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి పదువులు కేంద్ర మంత్రివర్గం లో ఉన్నత పదవులు వారికే దక్కాయని ఇక చూస్తూ ఊరుకోమని డి జేఏసీ దక్షిణాది అస్తిత్వం ఆత్మగౌరవం హక్కుల కోసం ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ దీక్ష లో ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకులు మందాల భాస్కర్, వేల్పుల సంజయ్, గడ్డం అశోక్ గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు మాతంగి ఓదెలు, నాయుడు బీసీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు డీజేఏసీ స్టేటజిస్ట్ పవన్ కుమార్, డీజేఏసీ జర్నలిస్ట్ చైర్మన్ డాక్టర్ విప్లవ, డీజేఏసీ ఆఫీస్ సెక్రటరీ శంకర్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సుంకే సంపత్, డీజేఏసీ మహిళా నాయకురాలు పారిజాత, డీజేఏసీ సింగర్ శ్రీకాంత్, %ఎ%-6 సిబ్బంది తదితరులు పాల్గొని దీక్ష ను విజయవంతం చేశారు.

## భారతదేశంలోని అతి పెద్ద శివ విగ్రహాలలో జబల్పూర్ లో ఆకర్షణీయమైన శివుని విగ్రహం-బండారు సుధాకర్ రెడ్డి

### అత్యంత పవిత్రమైన శివుని విగ్రహం 76 అడుగుల పొడవు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హయత్ నగర్ రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులు వ్యాపారస్తులు. ఆంధ్రప్రదేశ్ లోని జబల్పూర్ జంక్షన్ లో ఉన్న అతిపెద్ద శివ విగ్రహం ఇది భారతదేశంలోని అతిపెద్ద శివ విగ్రహాలలో ఒకటి తెలిపారు, బండారు సుధాకర్ రెడ్డి, సంకిపల్లి నరసింహారెడ్డి, బొప్పిడి అరుణాకర్ రెడ్డి, మునగాల శేఖర్ రెడ్డి, బసిరెడ్డి మల్లారెడ్డి, పొన్నాల రాజు రెడ్డి, పిశాటి వెంకటరెడ్డి, అమ్మిరెడ్డి భూపాల్ రెడ్డి, నల్లనికి కిరణ్, తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శివుని పవిత్ర వాహనం అయిన నంది విగ్రహం శివుని విగ్రహం ముందు నిర్మించబడింది అన్నారు, శివుడి విగ్రహం పైన ఉన్న డ్రెడ్ లాక్స్ నుండి జెట్ వాటర్లను ఆకర్షిస్తుంది అన్నారు, ఈ ఆలయంలో గణేశుడు మరియు సప్త ఋషి విగ్రహాలు కూడా ఉన్నాయి అన్నారు, ఇవి సందర్శకులను ఆకర్షిస్తాయని పచ్చని పరిసరాలు మరియు చక్కగా నిర్వహించబడుతున్న ప్రాంగణాలతో దైవత్వంతో మునిగిపోవడమే కాకుండా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక సౌరభ్యాన్ని అనుభవిస్తారని తెలిపారు



## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు పాటుబడిన వ్యక్తి డా.అంబేద్కర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన రాయికల్ గోసంగి యువజన సంఘం నాయకులు. భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు పాటుబడిన వ్యక్తి అంబేద్కర్, అఖండ భారత అభివృద్ధిలో భారత రాజ్యాంగ ఎంతో కీలకమైనది అలాంటి రాజ్యాంగాన్ని మనకందించిన బాబాసాహెబ్ నిజంగా భరతమాత ముద్దుబిడ్డ. వారి ఆశయాలను ఆలోచనలను కొనసాగించి భారతదేశ అభివృద్ధిలో కీలకం కావాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోసంగి యువజన సంఘం అధ్యక్షులు కుశనపెల్లి మహేందర్, కలమడుగు శ్యామ్, కే.రమేష్ , కే.మల్లేష్ , కే.నవదీప్, కే.దినేష్, కే రోహిత్, సంపతి మధు కుమార్, రైకంటి సునీల్, సొరపాక పవన్ కళ్యాణ్ , కధాసు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా మేముంటాం!

### మాజీ సర్పంచ్.. ఎముక జంగయ్య.. మాజీ ఉప సర్పంచ్.. పాండు గౌడ్

కల్వకుర్తి డిసెంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామనికి చెందిన గుమ్మ కొండా రాములు అకస్మాత్తుగా మరణించడం జరిగింది.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య,మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య రాముల మ్మకు రూ”17000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్,గుమ్మ కొండా రాజు,చిక్కొండ అంజనేయులు,ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా వినయ్ , గుమ్మ కొండ ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 .....రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ వర్ధంతి సందర్భంగా తార్నాక డివిజన్ లో బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. లాలాపేట్, ఇసుకబావి,మణికేశ్వరీనగర్ లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఇతర బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సం దర్భంగా ఆలకుంట హరి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన దారిలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు దక్కిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూ రెల్లి నాగరాజు గౌడ్,ఎర్ర నాగు,రాజేష్ వైష్ణవ్,ఇసుకబావి లింగం,కృష్ణస్వామి,మల్లికార్జున్, పరుశురాం, మహేష్, ఖాజ,డెంజిల్,ప్రశాంత్,పటేల్ చిన్న మల్లి,వేముల మల్లేష్, సుధాకర్, కిరణ్, నూనె కృష్ణ,వనజ,లత,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 6:(వార్తమిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలో నీ పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆరాధ్య దేవత అయినటువంటి శ్రీ శ్రీ మద్దెలమ్మ దేవస్థాన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు సురపెల్లి జనార్ధన్,ఉపాధ్యక్షులు దువ్వ అంజయ్య,కార్యదర్శి వంగరి రఘు,కోశాధికారి దోర్నాల బిక్షమయ్య,సభ్యులు సూరపల్లి వెంకటేశం (లవ్లీ),పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,సోలాపురం నారాయణ,విడం జనార్ధన్,దోర్నాల శ్రీను,సింగం కృష్ణ,పద్మశాలి కులస్తులు,తదితరులు,పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి

### తెలంగాణ బిక్షం గ్రామశాఖ అధ్యక్షులు.

సంస్థాన్ నారాయణపూర్:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో భారతరత్న, భారత స్వాతంత్ర సమరయోధులు, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ బిక్షంమాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలనా కొనసాగడానికికారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాలకు రిజర్వేషన్ చేకూరి తద్వారా అన్ని రంగాల్లో ముందుకు పోవటానికి కారకులయ్యారని అంత గొప్ప మహనీయుని ఆశలను సిద్ధాంతాలను పునికి పుచ్చుకొని నేటి యువత, ప్రజలు, ముందుకు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్, మందుగుల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు బీఆర్ అంబేద్కర్

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్



వార్త మిర్రర్, యాదాద్రి : అంటరానితనాన్ని రూపుమాపి అన్నివర్గాల సమానత్వం కోసం జాతిని జాగృతం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వడాయిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికీ సమానత్వం,సౌభ్రాతృత్వం,రిజర్వేషన్లు కల్పనకు రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలనే తలంపుతో రాజ్యాంగాన్ని రూపొందించాడన్నారు.సమాజంలో సామాజిక అసమానతలు రూపుమాపితేనే అభివృద్ధి పథంలో పయనిస్తామని నమ్మి ఆనాడే రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చిన అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట్ మాజీ సర్పంచ్ రాజేందర్, బి ఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ, నీలాంజనేయులు, శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోట చంద్రశేఖర్, కోట సుధాకర్, కోట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ సమావేశం



అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా బాడీ ఆదేశాల మేరకు మల్లాపూర్ మండలంలో సమావేశం నిర్వహించడం జరిగింది జిల్లా అధ్యక్షుడు పాలమూరు మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన కార్యదర్శి బైరి రాకేష్ ఇతర సంస్థలకు సహకరించి నందున మహాసభ మండల ప్రధాన కార్యదర్శి పదవిని తొలగించి వారు వసూలు చేస్తున్న 200 సభ్యత్వ రుసుము మరియు ఆ సంఘంతో అఖిలభారత యాదవ మహాసభ కు ఎలాంటి సంబంధం లేదు. అలాగే మండలంలో కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎట్టెం మల్లేష్ యాదవ్ (రాఘవపేట్) ఉపాధ్యక్షులుగా పంచతి చిన్న మల్లయ్య( సాతారం), అరికెల గంగారెడ్డి యాదవ్ (వేంపల్లి) నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ మండల అధ్యక్షులు సంఘ గంగరాజం , ఉపాధ్యక్షులు సతీష్,శ్రీను గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజా గంగారాం అన్ని గ్రామాల యాదవ సంఘాల సమక్షంలో నియమించారు జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం పదవుల కోసం కొత్త సంఘాలు ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది యాదవ సంఘాలు వారి దగ్గర సభ్యత్వం తీసుకొని మోసపోవద్దు అఖిల భారత యాదవ మహాసభ జాతీయంగా 100 సంవత్సరాలుగా ఏనాడు డబ్బులు వసూలు చేయలేదు అన్నారు మండల అధ్యక్షులు సంఘ గంగారాజం యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తొంద ర్లోనే గ్రామ కమిటీలు మండల యువజన కమిటీ వేయడం జరుగుతుంది అని తెలిపారు. అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులు,అశోక్, మహేందర్ ,సందీప్, నరసయ్య , గంగ మల్లయ్య, హరీష్, శ్రీను నాగరాజ్ రాజేందర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## డా.బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబెడ్కర్‌కు ఘనంగా నివాళులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబెడ్కర్ 68 వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో డా.బిఆర్ అంబెడ్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, తెలంగాణ మాల మహానాడు యువజన రాష్ట్ర అధ్యక్షుడు జాన గోపి ఆధ్వర్యంలో ఆ మహనీయుని తలుచుకుంటూ వారి విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాన గోపి మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో పయనిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిరపురపు సత్తయ్య, తంగేళ్ల రమేష్, చాంద్ పాషా, మారంపెల్లి గంగారెడ్డి, తిరుమల శంకర్, రాజాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తప్పులు లేకుండా ఆన్లైన్ చేయాలి

### ::: కలెక్టర్ బి సత్యప్రసాద్

వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 06 : మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.శుక్రవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు. అలాగే వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి ఈరోజు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్, ఎంపీడీవో జగదీష్, ఎమ్మార్వో వీర్ సింగ్, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్. శుక్రవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు. అలాగే వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి ఈరోజు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో లు, తహసల్దార్, ఎంపీఓ, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిందుడు: బి.ఆర్ అంబేద్కర్

### ::: కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించిన, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసినయోధుడు, సమ సమాజం కోసం పోరాడిన ధీరుడు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిదుడు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,నారాయణపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల కృష్ణ,నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర సగర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర చెల్లి పెళ్లికి హాజరైన తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘము కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర గారి చెల్లి పెళ్ళికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన,రాష్ట్ర యువజన అధ్యక్షులు మర్క సురేష్ సగర , మాజీ యువజన కోశాధికారి సందుపట్ల రాము సగర, తెలంగాణ రాష్ట్ర సగర సోషల్ మీడియా ఇంచార్జి నార్లకంటి నరేందర్ సగర,నల్లగొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ సగర రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు ఎం రాజు సగర, సంగారెడ్డి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పి. జనర్దన్ సగర జయకృష్ణ సగర మరికొందరు సగర బంధువులు హాజరైనారు



## ఘనంగా సూధం వారి వివాహ వేడుకలు భారీగా పాల్గొన్న సూదం వారి బంధు-మిత్ర గణం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ ఎస్ వి కన్వెన్షన్ హాల్లో సూధం శేఖర్ సాగర్–నిర్మల కూతురు శ్రావ్య శ్రీ–సాయి ప్రకాష్ సాగర్ ల వివాహ మహోత్సవంలో భారీగా పాల్గొన్న సూధం వారి బంధుమిత్రులు, వివాహ మహోత్సవానికి సూదం శేఖర్ సాగర్ బంధు–మిత్రులు, మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరు గణేష్ సాగర్, తండ నరసింహ గౌడ్, రాసాల వెంకటేష్ సాగర్, మొగిలి లక్ష్మణ్ సాగర్,కల్లెట్ల నర్సింగ్ సాగర్, రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కనపల్లి వీరయ్య, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో శ్రావ్య శ్రీ తాత గోల్లూరి రాములు సాగర్, వారి కుమారులు మురళి సాగర్, శ్రీధర్ సాగర్, సూదం వారి బ్రదర్ వారి కుమారులు, వివాహానికి విచ్చేసిన అతిథులకు స్వాగతం పలికారు

## కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో భరత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని , బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, లొంగని ఆత్మగౌరవ పోరాటం తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహోత్తర త్యాగం కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం బిఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఈ కార్యక్రమానికి గంజి సందీప్, పండుగ కిరణ్, ఎస్.కె యాకూబ్, ఎస్.కె హైమద్, ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి హరిశంకర్, పల్లెపాటి స్వామి, పల్లెపాటి బాలరాజ్, రాంపల్లి సుధాకర్ తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు

# కన్నుల పండుగగా ఆరట్టు ఉత్సవం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవాన్ని శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి పురవీధుల గుండా ఉత్సవ మూర్తిని వైభవంగా ఊరేగింపు తీసుకువచ్చి పెద్ద చెరువులో అభిషేకం, చక్రస్నానం నిర్వహించారు. శోభ యాత్రలో ఒగ్గుడోలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, ఆరట్టు ఉత్సవ దాత మిట్టపల్లి సత్యనారాయణ, గురుస్వాములు సింగని రమేష్, మచ్చ శ్రీధర్, బండి గంగాధర్, వాసం రవి కాంత్, సాంబార్ శ్రీను, చింతల అజయ్, కట్ట వెంకట నరసయ్య, పారిపెల్లి శ్రావణ్, కైరం సత్యం, ఇల్లందుల శీను, ఎనుగందుల రాజు, కటకం శ్రీను, గుర్రాల సాయి, రాములు, బొంగోని శ్రీనివాస్ తదితరులున్నారు.

## 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయి గెజిటెడ్ హెూదా లభించని ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి

### సమర్పించిన టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6 : 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయి గెజిటెడ్ హెూదా లభించని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హెూదా కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం గెజిటెడ్ హెూదా వారి స్కేల్ తో సమానంగా ఉంటుంది, కాని గెజిటెడ్ హెూదా రాకపోవడంతో ఆత్మ గౌరవ సమస్యగా భావిస్తున్నారనీ, గెజిటెడ్ హెూదాలో రిటైర్మెంట్ అయితే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తయినప్పటికినీ గెజిటెడ్ హెూదా రాకుండానే చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్మెంట్ పొందుతూ వాపోతున్నారని, ఈ నేపథ్యంలో 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించడంలో ప్రభుత్వానికి ఆర్థిక భారం వుండదని, ఈ క్రమంలో 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హెూదా కల్పించి ఆత్మ గౌరవ సమస్య ను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కు తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన సవినయంగా కోరుతూ రిజిష్టర్ పోస్ట్, మేయిల్ ద్వారా వినతిపత్రం పంపినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.